వాయిస్ అఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

బుధవారం, నవంబరు 26, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఛత్తీస్‌గఢ్‌లో 28 మంది మావోయిస్టుల లొంగుబాటు



కొత్తగూడెం ప్రగతి మైదాన్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణ్‌పూర్ జిల్లా పోలీసు అధికారుల ఎదుట 28 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు మంగళవారం లొంగిపోయారు. వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పాటిలింగం మీడియాకు వెల్లడించారు. లొంగిపోయిన వారంతా ఆ పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన వారిగా పేర్కొన్నారు. వీరిలో 22 మందిపై రూ.89 లక్షల రివార్డు ఉందని, లొంగిపోయిన వారిలో 19 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. కాగా, నలుగురు హార్డ్ కోర్ మావోయిస్టులు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఒకరు డివిజన్ కమిటీ సభ్యుడు పాండి ధ్రువ్ అలియాస్ దినేష్, ముగ్గురు తూర్పు బస్తర్ డివిజన్‌కి చెందిన 6వ నెంబర్ మిలటరీ కంపెనీ సభ్యులైన దూలే మాండవి, ఛత్తీస్ పోయం, పడ్ని ఓయం ఉన్నారని తెలిపారు.




# మహానగర విస్తరణకు కీలక అడుగు

### 27 పురపాలికల విలీనం ఆమోదం
### పట్టణ సేవలలో ఏకీకరణ దిశగా ప్రభుత్వం
### జీహెచ్‌ఎంసీలో భూగర్భ విద్యుత్ వ్యవస్థకు భారీ నిధులు
### సౌర-పంప్డ్ విద్యుత్ కొనుగోళ్లకు పచ్చజెండా
### సర్కారీ కనెక్షన్ల కోసం ప్రత్యేక విద్యుత్ సంస్థ
### పంప్డ్ విద్యుత్ కేంద్రాలకు భారీ అనుమతులు
### కొత్త విద్యా-క్రీడా సంస్థలకు భూకేటాయింపులు

హైదరాబాద్: రాష్ట్ర రాజధాని హైదరాబాదును దేశంలోనే అతిపెద్ద మహానగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం భారీ నిర్ణయం తీసుకుంది. శివారు ప్రాంతాల్లోని 27 పురపాలికలు, కార్పొరేషన్లను గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌లో కలపాలని మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ విలీనంతో నగర విస్తీర్ణం 625 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 1,983 చదరపు కిలోమీటర్లకు పెరగనుండగా, జనాభా 1.45 కోట్ల నుంచి 1.69 కోట్లకు పెరుగనుంది. ఈ విలీనం ద్వారా పన్నులు, మౌలిక సదుపాయాలు, పట్టణ పరిపాలనలో ఏకరీతి విధానం అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. విలీనం అనంతరం గ్రేటర్‌ను ఎన్ని మున్సిపల్ సంస్థలుగా

- మిగతా 2వ పేజీలో

# ఎకరం ఏకంగా రూ. 137.25 కోట్లు

హైదరాబాద్, నవంబర్ 25, (వాయిస్ టుడే)




హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలంగా ఉందని నిరూపిస్తూ.. కోకాపేట నియోపోలిస్ భూముల వేలంలో రికార్డు ధరలు పలికాయి. హెచ్‌ఎండీఏ నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి అత్యధికంగా రూ. 137.25 కోట్లు పలికింది. ఔటర్ రింగ్ రోడ్డు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరగా ఉండటం, అత్యాధునిక మౌలిక వసతులు, ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునే స్వేచ్ఛ వంటి కారణాల వల్ల ఈ ధరలు పెరిగాయి.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా దూసుకుపోతుందో చెప్పడానికి కోకాపేట నియోపోలిస్ లేఅవుట్‌లో జరిగిన తాజా భూముల వేలం ఒక చక్కని ఉదాహరణ. ఇటీవలి కాలంలో భూముల ధరలు రికార్డు స్థాయిని దాటి.. అంచనాలకు అందని విధంగా అమ్ముడుపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి అత్యధికంగా రూ. 137.25 కోట్లు పలకడం రియల్ ఎస్టేట్ రంగం బలాన్ని సూచిస్తోంది.సాధారణంగా భూముల ధరలను పెంచే అంశాల్లో.. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సదుపాయాలు మెరుగ్గా ఉండటం.. ప్రముఖ ఐటీ కేంద్రాలు, ఆర్థిక జిల్లాలు (ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్) , పారిశ్రామిక ప్రాంతాలకు దగ్గరగా ఉండటం.. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విధానాలు ఉన్నాయి. ఈ మూడు అంశాలు హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో బలంగా ఉన్నాయి. ముఖ్యంగా రాయదుర్గం, కోకాపేట వంటి ప్రాంతాలు ఐటీ హబ్‌లకు దగ్గరగా ఉండటం వల్ల భూముల విలువ ఊహించని విధంగా పెరుగుతోంది.ఇటీవల రాయదుర్గంలో జరిగిన మరో వేలంలో ఎకరం భూమి కనీస ధర రూ. 101 కోట్లుగా నిర్ణయిస్తే.. వేలంలో అది రూ. 177 కోట్లు పలికింది. ఈ పరిస్థితి రాష్ట్ర రాజధాని ప్రాంతంలో భూముల కోసం సంస్థలు ఎంత పోటీ పడుతున్నాయో స్పష్టం చేస్తోంది. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్ ప్రాంతంలో భూములు రికార్డు ధర పలకడానికి బలమైన కారణాలు ఉన్నాయి. వాటిలో.. గ్లోబల్ స్టాండర్డ్స్ ఒకటి. హెచ్‌ఎండీఏ ఈ లేఅవుట్‌ను సుమారు రూ. 300 కోట్ల వ్యయంతో అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేసింది. 45 మీటర్ల వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యాలు, ప్రత్యేక సైక్లింగ్ ట్రాక్‌లు వంటి అత్యాధునిక మౌలిక వసతులను కల్పించారు.ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన వారికి ఆకాశమే హద్దుగా భవనాలను నిర్మించుకోవడానికి అనుమతులు ఇస్తున్నారు. దీనివల్ల బహుళ అంతస్తుల వాణిజ్య భవనాలు, నివాస సముదాయాలు నిర్మించేందుకు అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతాయి. కోకాపేట ప్రాంతం ఒకవైపు 'ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)'కు కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో నగరం చుట్టూ ఎక్కడికైనా త్వరగా చేరుకోవచ్చు. మరోవైపు రాయదుర్గం ఐటీ కంపెనీలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కు చాలా దగ్గరగా ఉంది.మరో అంశం.. విమానాశ్రయానికి అనుసంధానం. అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం 20 నిమిషాల్లో చేరుకునే సౌకర్యం ఉండటం వలన.. దేశ విదేశీ బడా కంపెనీలు తమ కేంద్రాలను ఇక్కడ ఏర్పాటు చేయడానికి ఉత్సాహం చూపిస్తున్నాయి. ఈ అన్ని కారణాల వల్ల కోకాపేట నియోపోలిస్ ప్లాట్‌లకు రికార్డు ధరలు పలికాయి. సర్వే నంబర్ 18 లోని 5.31 ఎకరాల భూమికి ఎకరానికి రూ. 137.25 కోట్ల ధర పలికింది.



# ధ్వజారోహణతో ఎన్నో ఏళ్ల నాటి గాయాలు పోయాయి

### అయోధ్య శ్రీరామ్‌లల్లా ఆలయంలో ధ్వజారోహణం
### శిఖరంపై కాషాయ జెండా ఆవిష్కరించిన మోడీ
### ఎన్నో ఏళ్ల సంకల్పం నెరవేరిందన్న మోడీ

అయోధ్య రామమందిరంపై కాషాయ జెండాను ప్రధాని మోడీ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ఎన్నో ఏళ్ల సంకల్పం ఈరోజు నెరవేరిందని తెలిపారు. ధ్వజారోహణతో ఎన్నో ఏళ్ల నాటి గాయాలు మానిపోయాయని చెప్పుకొచ్చారు. రామమందిర నిర్మాణం కోసం ప్రాణ త్యాగం చేసిన ప్రతి భక్తుడికి నివాళులు అర్పిస్తున్నానన్నారు. ఎప్పుడైనా సత్యమే గెలుస్తుందని.. నేడు నిలబెట్టిన ధర్మ ధ్వజము.. పేదరికం, బాధలు లేని సమాజాన్ని నిర్మించడానికి.. వివక్షతను వదిలించుకోవడానికి మనకు స్ఫూర్తినిస్తుందని చెప్పారు. ఈ కాషాయ జెండా హిందూ నాగరికత పునరుజ్జీవనాన్ని సూచిస్తుందని.. అంతేకాకుండా సంవత్సరాల గాయం కూడా మానిపోతుందని పేర్కొన్నారు.

# డీసీసీ నియామకంపై నల్లగొండ కాంగ్రెస్‌లో రాజకీయ కలకలం

### పున్నా కైలాష్‌కు పదవి ఎలా? మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నలు
### సీఎంకు ఫిర్యాదు లేఖ పంపిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
### బీసీ వర్గాల అసంతృప్తితో పార్టీ అంతర్గతంగా ఉద్రిక్తత





# కాంగ్రెస్ ప్రభుత్వం అండదండతోనే ఇసుక మాఫియా చెలరేగిపోతుంది

చెక్ డ్యామ్‌లను కూల్చివేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

కెసిఆర్ కడితే రేవంత్ రెడ్డి కూలుస్తున్నాడు -

కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా ఇలాంటి దుష్టచర్యలే జరిగాయేమో అనుమానం

టెర్రరిస్టులను మించిపోతున్న ఇసుక మాఫియా

కాళేశ్వరం కింద లక్షల ఎకరాలు సాగు సామర్థ్యం: హరీష్‌రావు



# సైన్యంలో మతం ప్రబలదు సుప్రీంకోర్టు కఠిన హెచ్చరిక

తోటి జవాన్ల భావాలకు విఘాతం అనిపిస్తే ఉపేక్ష ఉండదు

మతపరమైన కార్యక్రమాల్ని బహిష్కరించిన అధికారికి తొలగింపు చట్టబద్ధమే

అధికారి పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం ఖండన

## సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే.. రూ.10 లక్షల ప్రోత్సాహకం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నజరానా
### మాట ఇస్తే... తప్పే ప్రసక్తే లేదని వెల్లడి
### ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షల ఇన్సెంటివ్ ఇస్తానని మాట తప్పిన బీఆర్ఎస్
### కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా నిధుల్లేవు
### నిధులు తెచ్చేది, ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే






# బీఆర్ఎస్ హయాంలో ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్‌లో అక్రమాలు

2 పారదర్శకతతో కొత్త ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పాలసీ తీసుకొచ్చాం

2 కాలుష్య రహిత హైదరాబాద్ లక్ష్యం

2 పరిశ్రమలను- వెలుపలికి మార్చే యోచన :భట్టి

# బీఆర్ఎస్ హయాంలో ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్‌లో అక్రమాలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎలాంటి స్పష్టమైన విధానం లేకుండా, కేబినెట్ అనుమతి కూడా లేకుండా కొందరికే ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు ఇచ్చారని, ఆ వివరాలన్నింటిని త్వరలో ప్రజల ముందుంచుతామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే పూర్తి పారదర్శకతతో కొత్త ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ పాలసీని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. పరిశ్రమలను %ా==% వెలుపలికి తరలించడం, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చడం, ప్రజలపై అదనపు పన్ను భారాన్ని పెట్టకుండానే ప్రభుత్వానికి భారీ ఆదాయం సమకూర్చడం ఈ కొత్త పాలసీ ప్రధాన లక్ష్యాలు అని వివరించారు. 50 శాతం %ూా=% రేటుతో అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా ఈ పాలసీ రూపొందించామని స్పష్టం చేశారు. నాచారం, మౌలాలి, కూకట్పల్లి, బాలానగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు ఒకప్పుడు నగరానికి వెలుపల ఉండేవని, పరిశ్రమల అభివృద్ధికి అప్పటి ప్రభుత్వాలు అక్కడ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేశాయని ఆయన గుర్తుచేశారు. కానీ నగరం విస్తరించడంతో ఇప్పుడు ఇవన్నీ నగర మధ్యలోకి వచ్చాయనే చెప్పారు. దీంతో ఈ ప్రాంతాలు రెడ్ మరియు ఆరెంజ్ జోన్లుగా మారాయని, కోర్టులు కూడా పరిశ్రమలను తరలించాల్సిందేనని ఆదేశాలు జారీ చేశాయని తెలిపారు. ఎవరినీ బలవంతంగా బయటకు పంపే ఉద్దేశ్యం లేనందున, పరిశ్రమలు స్వచ్ఛందంగా కన్వర్షన్ చేసుకునే అవకాశమే ఈ పాలసీ ఉద్దేశమని భట్టి విక్రమార్క అన్నారు. ప్రస్తుతం ఈ పార్కుల చుట్టూ లక్షలాది ఇళ్లు నిర్మాణం అయ్యాయని, ఇక్కడే పరిశ్రమలు కొనసాగితే ఢిల్లీలా హైదరాబాద్‌లో కూడా పాఠశాలలు, కార్యాలయాలకు కాలుష్యం కారణంగా సెలవులు ప్రకటించే పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు. అలాంటి పరిస్థితి రాకూడదనే సంకల్పంతోనే, పారదర్శకంగా మరియు సమగ్రంగా ఈ కొత్త పాలసీని తీసుకొచ్చామని తెలిపారు. ఈ విధానం ద్వారా ప్రభుత్వానికి భారీ ఆదాయం లభించి, పేదల కోసం సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని భట్టి విక్రమార్క అన్నారు.





## ధ్వజారోహణతో ఎన్నో ఏళ్ల నాటి గాయాలు పోయాయి

ఈరోజు దేశం, ప్రపంచం మొత్తం రామనామస్మరణతో మార్మోగుతుందని తెలిపారు. ప్రతి రామ భక్తుని హృదయం సంతోషంగా ఉందని చెప్పారు. శతాబ్దాల బాధ తొలగడంతో భక్తులంతా చాలా సంతోషంగా ఉన్నట్లు పేర్కొన్నారు. 500 సంత్సరాలుగా వెలుగుతున్న ఆ త్యాగానికి నేటితో పరిపూర్ణత వచ్చిందని చెప్పుకొచ్చారు. దేశం పురోగతి సాధించాలంటే.. మన గుర్తింపు గురించి మనం గర్వపడాలన్నారు. మన వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మన మనస్సులో ముద్రించిన బానిస మనస్తత్వాన్ని వదిలించుకోవాలని కోరారు. మనకు స్వేచ్ఛ లభించింది కానీ న్యూనతా భావాల నుంచి కాదన్నారు. అంతకముందు అయోధ్య శ్రీరామ్‌లల్లా ఆలయంలో జరిగిన ధ్వజారోహణం కార్యక్రమంలో ప్రధాని మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామాలయంపై 22 అడుగుల కాషాయ జెండాను మోడీ ఆవిష్కరించారు. రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుల సమక్షంలో జెండా ఆవిష్కరణ జరిగింది. సాధువులు, ప్రముఖులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. "ధ్వజ్ ఆరోహణ్" కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ జెండా లంబకోణ త్రిభుజాకారంలో సూర్యుని చిహ్నాన్ని కలిగి ఉంది. శాశ్వత శక్తి, దైవిక తేజస్సు, ధర్మం, జ్ఞానోదయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడితో సంబంధం ఉన్న అన్ని లక్షణాలు ఈ జెండాలో కనిపిస్తాయి. 'ఓం' చిహ్నంతో చెక్కబడిన జెండాను ఆలయ 'శిఖర్' పైన ఉంచారు.

## సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే.. రూ.10 లక్షల ప్రోత్సాహకం

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బంపర్ ఆఫర్ ప్రకటించారు. పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే%ొా% ఆ గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేకంగా రూ.10 లక్షల నిధులను అందజేస్తానని కేంద్ర మంత్రి ప్రకటించారు. తాను ఒక్కసారి మాట ఇస్తే తప్పే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ప్రజలను ఏకం చేసి అభివృద్ధి వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించేందుకే ఈ నిధులను ప్రకటించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు బండి సంజయ్ ఈరోజు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటన సారాంశమిదే "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షల ప్రోత్సాహక నిధులిస్తామని హామీ ఇవ్వడంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 70 గ్రామ పంచాయతీల్లో బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవం చేశారు. కానీ ఐదేళ్లయినా ఆయా గ్రామాలకు కేసీఆర్ ప్రభుత్వం నయాపైసా ఇవ్వకుండా మొండి చేయి చూపింది. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సైతం ఏకగ్రీవం పేరుతో నజరానా ప్రకటించి మోసం చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల మాటలు నమ్మి ఏకగ్రీవం చేసిన పంచాయతీల ప్రజలు ఆర్థికంగా నష్టపోయారు. ఆయా గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. దయచేసి ఈ ఎన్నికల్లో మరోసారి మోసం చేసేందుకు ఆ రెండు పార్టీలు మళ్లీ ప్రలోభ పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి. మాయ మాటలు నమ్మి మోసపోవద్దని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను కోరుతున్నా. భారతీయ జనతా పార్టీ మాట ఇస్తే తప్పదు. మీ బండి సంజయ్ ఎన్నడూ చేసేదే చెబుతాడు. చెప్పేదే చేస్తాడు. ఇచ్చిన మాట ప్రకారం ఈ పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులుగా ఏకగ్రీవం చేస్తే ఆ గ్రామాలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులిస్తానని మాట ఇస్తున్నా. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రజల ముందు కొన్ని వాస్తవాలు ఉంచుతున్నా. కాంగ్రెస్ 2 ఏళ్ల పాలనలో గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా ఇయ్యలేదు. "రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పైసల్లేవు. నన్ను కోసినా నయాపైసా రాదు"అని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడమే ఇందుకు నిదర్శనం. అట్లాగే బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలోనూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి పైసా ఇయ్యలేదు. అప్పులు తెచ్చి అభివృద్ధి చేసిన సర్పంచులకు బిల్లులు రాక అప్పులపాలై ఆత్మహత్య చేసుకునే దుస్థితి ఏర్పడటమే నిదర్శనం. గ్రామాల అభివృద్ధికి నిధులు ఇస్తోంది నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రమే. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో కొనసాగుతున్నవే. భవిష్యత్తులోనూ గ్రామాలకు నిధులిచ్చేది కేంద్ర ప్రభుత్వమే. అసలు పంచాయతీ ఎన్నికలు నిర్వహించేది కూడా కేంద్ర నిధుల కోసమేననే వాస్తవాన్ని ప్రజలు గుర్తించాలని కోరుతున్నా. పంచాయతీ ఎన్నికలు జరగకపోతే కేంద్ర నిధులు రావనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తోందే తప్ప వాస్తవానికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధే లేదు.

## మహానగర విస్తరణకు కీలక అడుగు



విభజించాలనే విషయం ఇంకా నిర్ణయించలేదు. ప్రస్తుతం ఉన్న రెండు విద్యుత్ పంపిణీ సంస్థలతో పాటు కొత్త డిస్కం ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ఎత్తిపోతల పథకాలు, మిషన్ భగీరథ, తాగునీటి ప్రాజెక్టులు, మెట్రో నీటి శాఖ వంటి ప్రభుత్వ కనెక్షన్లన్నీ ఈ కొత్త సంస్థ పరిధిలోకి వచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. విద్యుత్ చార్జీల పెంపుపై ఏ ప్రతిపాదనలూ లేవని మంత్రులు స్పష్టం చేశారు.

**పునరుత్పాదక విద్యుత్ కొనుగోళ్లకు అనుమతి**

మంత్రివర్గం క్రింది నిర్ణయాలు తీసుకుంది: 3,000 మెగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలు 2,000 మెగావాట్ల పంప్డ్ విద్యుత్ కొనుగోలు

**ఈ రెండు కొనుగోళ్లు ఐదేళ్ల ఒప్పందాలతో అమలు కానున్నాయి.**

అదనంగా 10,000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. అవసరమైన భూమి, నీటి కేటాయింపులు ప్రభుత్వమే చేపడుతుంది.

**రాష్ట్రంలో కొత్త విద్యుత్ కేంద్రాల పరిశీలన**

రామగుండం, పాల్వంచ, మక్తల్ ప్రాంతాల్లో చెరో 800 మెగావాట్ల ఉత్పత్తి కేంద్రాల నిర్మాణం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో జరిగే అవకాశాలు పరిశీలనలో ఉన్నాయి. జెన్‌కో–ఎన్టీపీసీ మధ్య ఖర్చుల తేడాపై పూర్తి విశ్లేషణ చేయాలని కేబినెట్ ఆదేశించింది.

**భూగర్భ విద్యుత్ లైన్లకు భారీ నిధులు**

జీహెచ్ఎంసీ పరిధిలో రూ.14,725 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యుత్ లైన్లు మాత్రమే కాక, టీ–ఫైబర్, ప్రైవేట్ కేబుల్ నెట్‌వర్క్‌లను కూడా భూగర్భానికి తరలించే ప్రణాళిక ఇది. నగరాన్ని మూడు విద్యుత్ విభాగాలుగా విభజించి ఈ పనులు చేపట్టనున్నారు.

**విద్యా, క్రీడా సంస్థలకు భూకేటాయింపులు**

దుమ్ముగూడెంలో ఎస్సీ–ఎస్టీ–బీసీ వసతి విద్యాలయం కోసం 20.28 ఎకరాలు ములుగులో క్రీడా పాఠశాల కోసం 40 ఎకరాలు జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి చేసిన సాంకేతిక కేంద్రం అదనంగా 6 ఐటీఐల్లో అధునాతన శిక్షణ కేంద్రాలు ఏర్పాటు కేబినెట్ వీటికి అంగీకారం తెలిపింది.

## నన్ను సవాల్ చేయాలని చూడొద్దు

పశ్చిమ బెంగాల్‌లో తనను సవాల్ చేసే ప్రయత్నం చేయవద్దని బీజేపీకి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హెచ్చరిక జారీ చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనతో రాజకీయంగా పోరాడే శక్తి బీజేపీకి లేదని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో తనను ఓడించడం ఆ పార్టీకి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. బెంగాల్‌లో తనకు సవాల్ విసిరేందుకు ప్రయత్నిస్తే దేశవ్యాప్తంగా బీజేపీ పునాదులను కదిలిస్తానని హెచ్చరించారు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, అది బీజేపీ కమిషన్‌గా మారిందని ఆరోపించారు. బీహార్‌లో బీజేపీ వ్యూహాలను అక్కడి ప్రతిపక్షాలు అంచనా వేయలేకపోయాయని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ కారణంగానే బీహార్ ఎన్నికల ఫలితాలు ఎన్డీయే కూటమికి అనుకూలంగా వచ్చాయని అభిప్రాయపడ్డారు. అక్రమంగా దేశంలో ఉంటున్న బంగ్లాదేశీయులను తొలగించడమే ఎస్ఐఆర్ లక్ష్యమైతే, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ ప్రక్రియను ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో కూడా చొరబాటుదారులు ఉన్నట్లు వారు అంగీకరిస్తున్నారా అని నిలదీశారు. బెంగాల్‌లో ఎస్ఐఆర్ అనంతరం ముసాయిదా ఓటరు జాబితా వెలువడ్డాక ఈసీ, బీజేపీ సృష్టించిన గందరగోళాన్ని ప్రజలే గుర్తిస్తారని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను రెండు మూడు సంవత్సరాలు నిర్వహిస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆమె స్పష్టం చేశారు.

## డీసీసీ నియామకంపై నల్లగొండ కాంగ్రెస్‌లో రాజకీయ కలకలం

### పున్నా కైలాష్‌కు పదవి ఎలా? మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నలు

### సీఎంకు ఫిర్యాదు లేఖ పంపిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### బీసీ వర్గాల అసంతృప్తితో పార్టీ అంతర్గతంగా ఉద్రిక్తత

నల్లగొండ: జిల్లా కాంగ్రెస్ లో డీసీసీ నియామకంపై తీవ్ర ఉద్రిక్తతలు రేగాయి. ఇటీవల జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడిగా పున్నా కైలాష్‌ను నియమించడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గట్టి అభ్యంతరం వ్యక్తం చేయడంతో సంఘటన రాజకీయ కలకలం సృష్టించింది. పున్నా కైలాష్ తన మీద, తన కుటుంబంపై అసభ్య భాషలో మాట్లాడాడని ఆరోపించిన మంత్రి కోమటిరెడ్డి, "ఇలాంటి వ్యక్తికి బాధ్యత ఎలా ఇస్తారు?" అని ప్రశ్నించారు. డీసీసీ పదవి నుంచి అతనిని తొలగించి, అర్హత కలిగిన మరో నాయకుడిని నియమించాలని సూచించారు. అంతేకాక, పున్నా కైలాష్‌పై పోలీసులు కేసు నమోదు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాసినట్లు సమాచారం. ఇక పార్టీ బీసీ వర్గాలు మాత్రం మంత్రి కోమటిరెడ్డి వైఖరిపై తీవ్ర ఆక్షేపణలు వ్యక్తం చేస్తున్నాయి. ఒక బీసీ నాయకుడు జిల్లా అధ్యక్షుడిగా ఎదగడాన్ని కోమటిరెడ్డి సహించలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సీఎంపై గతంలో తీవ్ర వ్యాఖ్యలు చేసిన కోమటిరెడ్డి తమ్ముడిని ముందుగా ఎమ్మెల్యే పదవి నుంచి తొలగించాలని కూడా బీసీ వర్గాలు కోరుతున్నాయి. జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ వ్యవహారం మరోసారి చర్చకు వస్తోంది. తమకు నచ్చని నాయకులు ఎదగకుండా అడ్డుకోవడం, పదవులు దక్కకుండా కుట్రలు చేయడం, బెదిరింపులకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వ్యతిరేక వర్గాల నుంచే రానున్నాయి. గతంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విషయంలో కూడా కోమటిరెడ్డి బ్రదర్స్ పాత్ర ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అగ్రకుల అహంభావంతో వ్యవహరిస్తున్నారని కొంతమంది నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

**డీసీసీ వివాదం.. ఏం నిర్ణయిస్తుందో హైకమాండ్ పైనే చూపులు**

డీసీసీ అధ్యక్షుడి నియామకం చుట్టూ మొదలైన ఈ ఘర్షణ ఇప్పుడు నల్లగొండ కాంగ్రెస్‌లో పెద్ద రాజకీయ చర్చగా మారింది. పార్టీ హైకమాండ్ ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తుందో, డీసీసీ పదవిపై ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్నదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

## సైన్యంలో మతం ప్రబలదు సుప్రీంకోర్టు కఠిన హెచ్చరిక

**తోటి జవాన్ల భావాలకు విఘాతం అనిపిస్తే ఉపేక్ష ఉండదు**

**మతపరమైన కార్యక్రమాల్ని బహిష్కరించిన అధికారికి తొలగింపు చట్టబద్ధమే**

**అధికారి పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం ఖండన**



న్యూఢిల్లీ: దేశ రక్షణ బాధ్యతలు నిర్వహించే సైన్యంలో వ్యక్తిగత మత భావాల పేరుతో విధులు తప్పించుకునే అవకాశమేదీ లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రెజిమెంట్ నిర్వహించే మతపరమైన కార్యక్రమాలకు హాజరు కాకుండా, "నా విశ్వాసం వేరు, ఆ కార్యక్రమంలో పాల్గొనను" అని మొండిగా నిలిచిన క్రైస్తవ ఆర్మీ అధికారిపై తీసుకున్న చర్యను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మల బాగ్చిలతో కూడిన ధర్మాసనం కఠిన వ్యాఖ్యలు చేస్తూ, "సైన్యం అనేది లౌకికత్వానికి ప్రతీక. అక్కడ వ్యక్తిగత మత గర్వం ప్రదర్శించే స్వేచ్ఛ లేదు. తోటి సైనికుల మనోభావాలను గౌరవించడం ప్రతి అధికారిని బంధించే బాధ్యత. ఇలాంటి వ్యక్తులను ఒక్క నిమిషం కూడా సహించకూడదు" అని ఘాటుగా తెలిపింది.

**క్రమశిక్షణకు విరుద్ధం కోర్టు ఘాటు వ్యాఖ్య**

సైన్యంలో క్రమశిక్షణ అత్యున్నత ప్రాధాన్యం. దళంలోని ఐకమత్యం, పరస్పర గౌరవం ముఖ్యమైనవి. ఈ నేపథ్యంలో మతపరమైన పరేడ్‌లకు నిరాకరించిన ఆఫీసర్ శామ్యూల్ కమలేషన్ చర్యను లిలి"సాదాసీదా తప్పు కాదు, తీవ్రమైన క్రమశిక్షణా ల???నం"లిలిగా కోర్టు అభివర్ణించింది. పిటిషనర్ తరపు న్యాయవాది, "ఈ నిర్ణయం తప్పుడు సందేశం ఇస్తుంది" అని వాదించగా, సీజేఐ వెంటనే స్పందిస్తూ, "అది కాదు%ొా% ఇటువంటి వ్యవహారాలకు గట్టి గుణపాఠమవ్వాలి. సైన్యంలో క్రమశిక్షణకు రాజీ లేదు" అని స్పష్టం చేశారు.

**హైకోర్టు తీర్పుకు మరింత బలం**

రెజిమెంట్ పరేడ్‌లలో పాల్గొనకపోవడం చట్టబద్ధ క్రమశిక్షణా నియమాలకు వ్యతిరేకమని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా సుప్రీంకోర్టు సమర్థించింది. అధికారులు తీసుకున్న డిస్మిస్ చర్యపై అధికారిని మళ్లీ సేవలోకి తీసుకోవాలనే పిటిషన్‌ను పూర్తిగా కొట్టివేసింది.

## కాంగ్రెస్ ప్రభుత్వం అండదండతోనే ఇసుక మాఫియా చెలరేగిపోతుంది

### మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

జమ్మికుంట నవంబర్ 25 (వాయిస్ టుడే): ఇటీవల ధ్వంసం అయిన తనుగుల చెక్‌డ్యామ్‌ను మంగళవారం రోజు సిద్దిపేట ఎం ఎల్ ఏ తన్నీరు హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అండదండతోనే ఇసుక మాఫియా ఊచకోత కొనసాగిస్తున్నదని హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. చెక్‌డ్యామ్‌ను ఇసుక మాఫియా బాంబులతో పేల్చేసిందని, దీంతో వేలాది మంది రైతులు నష్టపోయారని తెలిపారు. 24 కోట్ల రూపాయలు వెచ్చించి కట్టిన చెక్‌డ్యామ్‌ను ఇలా పేల్చేయడం రైతులపై ప్రత్యక్ష దాడి అని అన్నారు. చెక్‌డ్యామ్ పేల్చివేయడంతో సుమారు 2000 ఎకరాలు సాగుకు ఇబ్బంది కలగడం దురదృష్టకరమని, ఈ దుండగులను వెంటనే అరెస్టు చేసి వారి వద్ద నుంచే నష్టం వసూలు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీళ్లు అందించారని గుర్తుచేస్తూ "కెసిఆర్ నిర్మిస్తే రేవంత్ రెడ్డి కూల్చే పాలన వచ్చింది" అని హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఇసుక మాఫియా టెర్రరిస్టులను మించిపోయే విధంగా రాష్ట్రంలో అల్లర్లు సృష్టిస్తున్నా, ప్రభుత్వం మాత్రం చేతులెత్తేసిందని మండిపడ్డారు. రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదులు పక్కన పెట్టి ప్రభుత్వం నిద్రపోతుందా? అని ప్రశ్నించారు. హుస్సేన్ మియా చెక్‌డ్యామ్ కూల్చినప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుంటే ఈరోజు ఈ ఘటన జరిగేది కాదని హరీష్ రావు గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కూడా ఇదే తరహాలో దాడులు జరిగాయేమో అన్న అనుమానం వస్తోందని, రెండు పిల్లర్లు కుంగిపోయినప్పటికీ ఇప్పటి వరకు మరమ్మతులు చేయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెప్పిన ఏడాదికి ఆరు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామన్న హామీ పూర్తిగా ఫ్లాప్ అయినట్లు విమర్శించారు. రెండు సంవత్సరాలు గడిచినా ఒక్క లక్ష ఎకరాలకు కూడా నీళ్లు అందలేదని అన్నారు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోయిందని చెప్పి, అదే కాళేశ్వరం భాగమైన మల్లన్నసాగర్ నుంచి 8,000 కోట్లు ఖర్చు చేసి మూసి నదిలో నీళ్లు తీసుకురాగలమంటావా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని వెంటనే కాపర్ డ్యామ్ నిర్మాణం చేసి 2000 ఎకరాలకు నీరు అందించే చర్యలు ప్రారంభించాలి అని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భనలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు రవిశంకర్, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

# సిమెంట్ రవాణా సామర్థ్యాన్ని పెంచే నూతన పాలసీలు గేమ్‌చేంజర్‌గా నిలుస్తాయి

## జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

### బల్క్ సిమెంట్ రవాణా కోసం కొత్త సరుకు రవాణా విధానంపై సిమెంట్ పరిశ్రమలతో ఎస్‌సీఆర్ సమీక్ష



హైద్రాబాద్ (వాయిస్ టుడే): బల్క్ సిమెంట్ రవాణాకు సంబంధించి రైల్వే మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన నూతన సరుకు రవాణా విధానాలు పై చర్చించేందుకు దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) మంగళవారం రైల్ నిలయంలో ప్రధాన సిమెంట్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ఎస్‌సీఆర్ జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ అధ్యక్షత వహించగా, ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ పద్మజ, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే తో పాటు ఆపరేటింగ్ %డ% కమర్షియల్ విభాగాల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

కాన్కోర్, అల్ట్రాటెక్, అదానీ, రామ్‌కో, మై హోమ్, ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్, చెట్టినాడు సిమెంట్ తదితర కంపెనీల ప్రతినిధులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. అలాగే శ్రీ సిమెంట్, దక్కన్ సిమెంట్, దాల్మియా, భారతి సిమెంట్, నవ్‌కార్, డిపి వరల్డ్ ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని తాజా పాలసీలపై తమ సూచనలు అందించారు.

సమావేశంలో మాట్లాడిన జీఎం శ్రీవాస్తవ మాట్లాడుతూ, రైల్వేలకు సరుకు రవాణా అత్యంత ప్రాధాన్యమైందని, కొత్త విధానాలు సిమెంట్ పరిశ్రమకు గేమ్‌చేంజర్ గా నిలుస్తాయని అన్నారు. రైలు రవాణా ఖర్చు తగ్గించి, పర్యావరణానుకూలంగా ఉండటం వల్ల బల్క్ సిమెంట్ రవాణాలో గణనీయమైన వృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ విధానాలను మరింత మెరుగుపరచడానికి పరిశ్రమల సూచనలు స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో కొత్త బల్క్ సిమెంట్ సరుకు రవాణా విధానం, ప్రత్యేక బల్క్ సిమెంట్ టెర్మినల్స్ ఏర్పాటు వంటి అంశాలపై విపులమైన ప్రెజెంటేషన్ ఇవ్వబడింది. ఈ సందర్భంగా ఎస్‌సీఆర్ యొక్క సరుకు రవాణా పనితీరును సమీక్షిస్తూ, 2024%-%25లో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 37.6 మిలియన్ టన్నుల సిమెంట్ లోడింగ్ సాధించిందని, అక్టోబర్ 2025 వరకు 21.40 మిలియన్ టన్నులు రవాణా చేసిందని వెల్లడించారు. ఇది మొత్తం సరుకు రవాణాలో 26% వాటాను సూచిస్తుంది.

అంతకుముందు పిసిఓఓ పద్మజ, పిసిసిఎం ఇతి పాండే కొత్త సరుకు రవాణా సంస్కరణల ముఖ్యాంశాలను పరిశ్రమలకు వివరించారు. సమావేశం చివరగా ట్యాంక్ కంటైనర్లలో సిమెంట్ రవాణాకు కిలోమీటరుకు టన్నుకు ?0.90 ఫ్లాట్ రేట్, అలాగే రైల్వేతో నేరుగా అనుసంధానించే బల్క్ సిమెంట్ టెర్మినల్స్ ఏర్పాటు వంటి అంశాలపై వివరాలు వెల్లడించారు.



## దేశంలో మతపరమైన విభజన రాజకీయాలను అడ్డుకోవాలి

### వెల్లూరు సెంట్రల్ జిల్లా పర్యటనలో కాంగ్రెస్ శ్రేణులతో మధుయాష్కీ గౌడ్

ఎల్బీనగర్, నవంబర్ 25 (వాయిస్ టుడే): డీసీసీ అధ్యక్షుల ఎన్నిక ప్రక్రియ నేపథ్యంలో ఏఐసీసీ పరిశీలకుడి హోదాలో మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కిగౌడ్ మంగళవారం తమిళనాడులోని వెల్లూరు సెంట్రల్ జిల్లాలో పర్యటించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సంఘటన్ శ్రీజన్ అభియాన్ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య నేతలు, సీనియర్ నాయకులతోనూ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కామరాజ్ నాడర్ ప్రాతినిధ్యం వహించిన వెల్లూరు ప్రాంతంలో పర్యటించి, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతపర విభజన రాజకీయాలు చేస్తూ దేశాన్ని విభజిస్తున్న తీరును ఎండగట్టారు. ఎస్ఐఆర్ తో ఓట్ల తొలగింపు, నకిలీ ఓట్లను చేర్చడం ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఓట్ చోరీ కి పాల్పడుతున్న తీరును వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు సామాజిక న్యాయం, వారి జనాభాకు తగ్గట్టుగా సంపదలో వాటా ఎజెండాగా రాహుల్ గాంధీ పోరాడుతున్న విషయాలను వివరించారు. బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. అందరి అభిప్రాయాల మేరకు పారదర్శకంగా డీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.



## మహేష్ కుమార్ గౌడ్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

కుత్బుల్లాపూర్ నవంబర్ 25( వాయిస్ టుడే): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళుతున్న సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున మర్యాదపూర్వకంగా కలిసిన మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు వారితో పాటు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



కుత్బుల్లాపూర్ నవంబర్ 25(వాయిస్ టుడే): నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మధురా నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న అష్ట లక్ష్మీ సమేత ఆలయ నిర్మాణం కోసం నిజాంపేట కు చెందిన ప్రణవీ ఇన్ఫ్రా దేవలప్పర్స్ అధినేత ఎం నాగ మురళి కృష్ణ ఆలయ గర్భగుడి నిర్మాణం, గర్భగుడి శిఖర నిర్మాణం కోసం 3,00,000/- లక్ష్యల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు, ముఖ్య అతిధిగా నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంట నగరాలలో అష్టలక్ష్మీ సమేత ఆలయాలు అరుదుగా ఉన్నాయన్నారు, మధురా నగర్ కాలనీలో అష్ట లక్ష్మీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించడం అభినందనీయం, దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ నిర్మాణం చివరి దశకు చేరుకుందని దాతలు ముందుకు వచ్చి వస్తురూపేనా,ధన రూపేణా సహకరించి ఆలయ నిర్మాణానికి తమ వంతుగా సహకరించాలన్నారు. ఆలయ గర్భగుడి నిర్మాణం,ఆలయ శిఖర నిర్మాణానికి ముందుకు వచ్చి 3 లక్ష్యల రూపాయలు విరాళంగా అందజేసిన ఎం.నాగ మురళి కృష్ణను ఆయన అభినందించారు, ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశాడు,ఆలయ నిర్మాణంలో తన వంతు సహకారం అందిస్తానని,ఆలయ నిర్మాణం పూర్తి చేయడానికి ఒక ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళ్లాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.విష్ణువర్ధన్ రావు,పి.రాంబాబు,సి హెచ్.లింగయ్య,హన్మంత్ రావు,చలసాని హేమంత్ రావు, ఆర్.ఏ.మద్దయ్య,రామ లక్ష్మారెడ్డి,ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి పాల్గొన్నారు.



## దేవాలయ అభివృద్ధికి జూపల్లి భాస్కర్ రావు రూ.1.16 లక్షల విరాళం

హైదరాబాద్ నవంబర్ 25: మహబూబ్ నగర్ జిల్లా, చారకొండ మండలంలోని జేపల్లి గ్రామంలో నిర్మిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ అభివృద్ధికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్ రావు రూ. 1.16 లక్షలు (1లక్ష 16వేల రూపాయలు) విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రావును శాలువతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నృపాల్ నాయక్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్, మాజీ వార్డు సభ్యులు వెలిజాల వెంకటేష్, ఆలయ కమిటీ సభ్యులు నిర్వాహకులు పోలీస్ వెంకట య్య, కిరణం షాపు వెంకటయ్య, లైన్ మెన్లు వెంకటయ్య, శ్రీనివాసులు ఆర్టీసీ సైదులు, రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పరుశు రాం, నరేందర్, గ్రామస్తులు, జూపల్లి భాస్కర్ రావు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసిన మేడ్చల్ జిల్లా నూతన అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 25(వాయిస్ టుడే): తెలంగాణ ఐటి శాఖ మంత్రి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసిన మేడ్చల్ మల్కాజ్గిరి నూతన అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , నియోజకవర్గ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, కొలన్ హనుమంత్ రెడ్డి , బండి రమేష్ , మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి .



## ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కలిసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 25(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ కలిసి తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి , హనుమంత్ రెడ్డి , బండి రమేష్ ,మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి . మరియు టీపీసీసీ జనరల్ సెక్రటరీ పీసరి మహిపాల్ రెడ్డి .



## రామంతాపూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎంపీ ఈటెల రాజేందర్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):-రామంతపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులను కార్పొరేటర్,ఎమ్మెల్యేతో కలిసి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రారంభించారు. రామంతపూర్ డివిజన్‌లో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సహాయ సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. వీటిలో ముఖ్యంగా ఇంద్రనగర్ కమిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం %డ% రిపేర్లకు రూ. 35 లక్షలు.ఇంద్రనగర్ వివిఎంహెచ్ స్కూల్ లేన్ సీసీ రోడ్ వివిఎంహెచ్ నిర్మాణానికి రూ. 12.50 లక్షలు,ఆర్టీసీ కాలనీ సీసీ రోడ్లు నిర్మాణానికి రూ. 35 లక్షలు,బాలకృష్ణ నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్ పనులకు రూ. 55 లక్షలు, మంజూరయ్యాయి అన్నారు.

ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరుపుతూ మల్కాజ్గిరి నియోజకవర్గానికి అదనపు నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రతి ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా కార్పొరేటర్ల తో కలిసి పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీకి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూ ఎస్ ఎస్ బి జీఎం సంతోష్ కుమార్, జి హెచ్ ఎం సి డీఈ నాగమణి, ఏఈ మౌనిక, స్థానిక ప్రజలు, బీజేపీ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## పరికిచెరువు మరియు ఆలయ భూములకు సరిహద్దులను నిర్ణయించండి

### హైడ్రా కమిషనర్‌కు వినతి

కుత్బులాపూర్ నవంబర్ 25( వాయిస్ టుడే): కుత్బులాపూర్ మండలం గాజులరామారం జోన్ లోని పరికిచెరువు మరియు జగద్గిరిగుట్ట లో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేసి సరిహద్దులను నిర్ణయించి చుట్టూ ఫెన్సింగ్ వేయాలని కోరుతూ నిన్న సోమవారం రోజున హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరికిచెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పరికిచెరువు పరిరక్షణ కమిటీ నాయకులు ఉమా మహేష్, సాయి పంతుల, పవన్ ,వంశీ లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రజావాణిలో కలిసి గతంలో పరికిచెరువు మరియు ఆలయ భూములకు సంబంధించి అన్యాక్రాంతం కాకుండా హైడ్రాధికారులు చర్యలు తీసుకున్నారని దానివల్ల భూకబ్జాలు తగ్గిపోయినప్పటికీ, ఒకవేళ సరిహద్దులు నిర్ణయించకపోతే ఏదో ఒక రోజు వాటిని కూడా కబ్జాదారులు అమ్మేసే పరిస్థితి ఏర్పడుతుందని దానివల్ల పేద ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉంది కాబట్టి అలాంటి నష్టం జరగకుండా సరిహద్దులను నిర్ణయించి ఫెన్సింగ్ వేయాల్సిందిగా కోరడం జరిగింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి స్థానిక అధికారులకు ఫెన్సింగ్ వెయ్యడానికి చర్యలు చేపట్టాలని అక్కడే ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# దీక్షా దివస్ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ వద్దిరాజు






కొత్తగూడెం, నవంబర్ 25: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మంగళవారం నిర్వహించిన "దీక్షా దివస్" సన్నాహక సమావేశానికి రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ హరిసింగ్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, భద్రాచలం అసెంబ్లీ ఇంఛార్జి మానే రామకృష్ణ, మాజీ మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మి తదితరులు ప్రసంగించారు.

### సీఎం రేవంత్ పాలన వైఫల్యం : ఎంపీ రవిచంద్ర

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని ఎంపీ రవిచంద్ర విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ నాయకులు చేసిన హామీలు వంచనాత్మకమని దుయ్యబట్టారు.

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు మోసం చేస్తున్నారని ఆరోపించారు. "బీసీ రిజర్వేషన్ల పెంపుదల కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరహాలో సాధ్యమని తెలిసినా కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించారు" అని వ్యాఖ్యానించారు. జంతర్ మంతర్ వద్ద చేసిన నిరసన కార్యక్రమం రాజకీయ నాటకమే తప్ప ఏ సమస్యకూ పరిష్కారం కాదని విమర్శించారు.

### కేసీఆర్ చేసిన తీర్మానం గుర్తు

తెలంగాణ ఏర్పడిన వెంటనే కేసీఆర్ బీసీలు, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేయించి కేంద్రానికి పంపిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతల కుట్రల కారణంగా బీఆర్ఎస్ విజయం సాధించలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### పార్టీ శ్రేణులకు పిలుపు

కాంగ్రెస్ నేతల బెదిరింపులు, వేధింపులు, కేసులకు భయపడకుండా బీఆర్ఎస్ శ్రేణులు ఐకమత్యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా ఎగరవేయాలని, జిల్లా శక్తిని మరోసారి చాటాలని సూచించారు.

### నవంబర్ 29 దీక్షా దివస్‌కు భారీగా తరలిరావాలి

2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక నిరాహార దీక్షను గుర్తు చేస్తూ, ఈ నెల 29న జరగనున్న "దీక్షా దివస్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎంపీ రవిచంద్ర కోరారు. జిల్లా పరిధిలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన 22 మండలాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.

సమావేశం ముగింపు సందర్భంగా కార్యకర్తలు "జై తెలంగాణ", "బీఆర్ఎస్ జిందాబాద్", "కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు.




# యువత శక్తే భారత్ శక్తి : ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, నవంబర్ 25: భారత్ ప్రపంచ యువ దేశాలలో ముందంజలో ఉందని, యువ శక్తి సరైన దిశలో వినియోగిస్తే దేశ అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. స్వర్గీయ మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మంలో మంగళవారం నిర్వహించిన లి"ఏక్ భారత్ – ఆత్మనిర్భర్ భారత్" యూనిటీ రన్‌లి కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించిన అనంతరం, జ్యోతి ప్రజ్వలన చేసి పచ్చజెండా ఊపి యూనిటీ రన్‌ను ఎంపీ రవిచంద్ర ప్రారంభించారు.

### సర్దార్ పటేల్ సేవలు దేశానికి మార్గదర్శకం

ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ పటేల్ జన్మ వార్షికోత్సవాలు దేశ భక్తిని పెంపొందించేందుకు




దోహదపడుతున్నాయని ఎంపీ వ్యాఖ్యానించారు. భారత ఏకీకరణకు పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.

### యువతకు ఎంపీ హితవు

యువత తమ విలువైన సమయాన్ని వృథా చేయకుండా విద్యలో, క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఉందని ఎంపీ రవిచంద్ర సూచించారు. శ్రమ, క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఎత్తులు అందుకోవడం సాధ్యమని అన్నారు. క్రీడల ద్వారా ఒలింపిక్ స్థాయికి ఎదగాలన్న సంకల్పంతో యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువ క్రీడాకారులకు తన పూర్తి సహాయం, ప్రోత్సాహం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ సీనియర్ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి, మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తదితరులు పాల్గొన్నారు. భారీ జాతీయ జెండాను చేతబట్టి విద్యార్థులు గీతాలు ఆలపిస్తూ దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు ప్రదర్శించారు. వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమ నిర్వాహకులు ఎంపీ రవిచంద్రకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేశారు.



## శ్రీ అయ్యప్ప స్వామి 25వ మహాపడి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ నవంబర్ 25(వాయిస్ టుడే): అమీర్పేట్ లోని ఎల్లారెడ్డి గూడ సాయి మణికంఠ నిలయంలో గొంటి శ్రీనివాస యాదవ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన 25వ మహాపడి పూజ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి పాల్గొనడం జరిగింది.. అనంతరం శ్రీ అయ్యప్ప స్వామివారికి, స్వాములు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసి చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ పార్టీ

### – యాదాద్రి భువనగిరి జేసీ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి ) :- యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మంగళవారంరోజు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర బిసి జాక్ పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహన కార్యక్రమం స్థానిక ప్రిన్స్ చౌరస్తాలో జేఏసీ ఆధ్వర్యంలో జరిగింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ అనుసరించి రాజ్యాంగబద్ధంగా 9వ షెడ్యూల్లో రిజర్వేషన్లు చేర్చి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని మాట ఇచ్చి ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత బీసీలను మోసం చేసిందని బిసి జాక్ ప్రతినిధులు మాటూరి అశోక్, పెంట నర్సింహ, సుర్వి శ్రీనివాసు, సాయిని యాదగిరి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా మోసంతో స్థానిక ఎన్నికలకు సిద్ధమయ్యారని,మాట ప్రకారం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తోలుకపోయి రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా సాధించి ఎన్నికలకు పోతే బాగుండేదని, కేవలం ఓట్ల లబ్ధి పొందాలని ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి మోసపూరిత కుట్ర అని ఇకనైనా బీసీలు మేలుకొని మోసగించిన పార్టీలకు దూరంగా ఉండి ఓట్లతోటి వారికి సరైన బుద్ధి చెప్పాలని, రాబోయే స్థానిక ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీలను గెలిపించుకునే దిశగా ప్రజలు సన్నద్ధం కావాలని జిల్లాలో రాబోయే రోజుల్లో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొత్త బాలరాజు పేరపు రాములు, అశోక చారి,శ్యామల, శోభన్ బాబు, ఈట్టబోయిన గోపాల్, పవర్ విక్రమ్, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, ఉడుత భాస్కర్, ఉదయగిరి విజయ్, పట్నం కపిల్ పులి, ప్రదీప్,తుమ్మల నరేష్, వంగరి లక్ష్మీనారాయణ, మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రమైన యాదాద్రి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం

యాదగిరిగుట్ట (వాయిస్ టుడే): సోమవారం రోజున హుండీ లెక్కింపు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా తేది.24.11.2025 రోజున 63 రోజుల హుండీ లెక్కింపు నిర్వహింపబడగా, రూ.4,80,77,919/- ఆదాయం వచ్చినది. మరియు మిశ్రమ బంగారం 177 గ్రాములు మరియు మిశ్రమ వెండి 9 కిలోలు 700 గ్రాములు సమర్పించబడినవి. 12.6.2025 వేసవి కాలంలో 44 రోజుల హుండీ లెక్కింపు కంటే , ఈ కార్తీక మాసంలో అత్యధిక రికార్డు స్థాయి భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించారు. విశేషంగా ఈ ఒక్క మాసములోనే సుమారు ఇరవై అయిదు లక్షల పైగా భక్తులు శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. మరియు ఈ కార్తీక మాసము సందర్భంగా భక్తులు అత్యంత భక్తి శ్రద్దాలతో కొండక్రింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమండపము నందు వేల సంఖ్యలో వ్రతాలు ఆచరించారు.

శ్రీయుత కార్యనిర్వహణాధికారి ఆధ్వర్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగు ఏర్పాట్లు గావించబడి ఈ పవిత్ర కాలంలో పూర్వంలో ఎప్పుడూ లేని విధంగా ఆదాయం కూడా రికార్డు స్థాయిలో పెరిగినది, ఇది యాదగిరిగుట్ట దేవస్థానం పట్ల భక్తుల విశ్వాసం, భక్తి, మరియు ఆధ్యాత్మికతను స్పష్టంగా తెలియజేస్తున్నది. భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని, ముఖ్యంగా సాధారణ భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వామివారి దర్శనం, సేవలు, మరియు పూజలు చేయగలిగే విధంగా దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు, సౌకర్యాలు, పూర్తిగా కల్పించింది అని తెలిపారు.







## కొత్తగూడెంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు ఘన సత్కారం

కొత్తగూడెం : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు మరియు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్రకు కొత్తగూడెం మున్నూరుకాపు ప్రముఖులు మంగళవారం ఘన స్వాగతం పలికి సత్కరించారు. కొత్తగూడెం పర్యటనలో భాగంగా ఎంపీ రవిచంద్ర పట్టణంలోని భజనమందిర్ రోడ్డులో ఉన్న మున్నూరుకాపు సంక్షేమ సంఘం భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కాసా హనుమంతరావు, కార్యదర్శి లింగాల గోపాలకృష్ణయ్య, కోశాధికారి మహాలక్ష్మీ సత్యనారాయణ తదితర ప్రముఖులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ రవిచంద్ర, "మనమందరం ఐకమత్యంతో ముందుకు సాగుతూ పాలక వర్గాలతో పోరాడి మన న్యాయమైన హక్కులు సాధించుకోవాలి" అని పిలుపునిచ్చారు. మధ్యలో నిలిచిపోయిన సంక్షేమ సంఘం భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొత్తగూడెం మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ, భద్రాద్రి కొత్తగూడెం డీసీసీ ప్రెసిడెంట్ తోట దేవీప్రసన్న, మున్నూరుకాపు సంఘం నాయకులు బాలశెట్టి సుందర్ రాజు, వల్లాల ప్రసాదరావు, బాలశెట్టి సత్యభామ, కందుకూరి గణేష్, ఆళ్ల మురళీ గోపాలరావు, మత్తి నాగేశ్వరరావు, కోల నర్సయ్య, భీమా శ్రీధర్, రవి రాంబాబు, వెంగళరావు, తారక్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో మహిళా సభ్యులకు వార్డ్ కమిటీ నియామక పత్రాల అందజేత



వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా : వేములవాడ పట్టణ పరిధిలోని 15వ వార్డ్ కమిటీ మహిళా సభ్యులకు నియామక పత్రాలను మంగళవారం ఘనంగా అందజేశారు. ఈ కార్యక్రమం జిల్లా మహిళ జనరల్ సెక్రటరీ పుల్కం ఇందిర పటేల్ ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ మున్నూరుకాపు సంఘం పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ప్రత్యేక అతిథులుగా హాజరై సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య పటేల్, కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నామాల పోశెట్టి పటేల్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ మారం కుమార్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా ప్రతినిధులకు వార్డ్ స్థాయిలో బాధ్యతలు అప్పగించడం ఆనందకరమని, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. త్వరలోనే మహిళా సభ్యుల కోసం నాయకత్వ శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి స్థానిక మహిళలు, సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కార్మికుల హక్కుల కోసం అండగా ఉంటాం



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట మండలం, పెద్ద కందుకూర్‌లోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్మిక విభాగం (TRKV) యూనియన్ ప్రారంభోత్సవం, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరి శంకర్ గౌడ్ హాజరై యూనియన్ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, కార్మిక సంక్షేమమే తమ పార్టీ ప్రాధాన్యం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రాజ్ ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ టి.ఆర్.కె.వి నాయకులు పల్లెర్ల స్వామి , గంధమల్ల రవి , నల్ల అశోక్ , సుధాకర్ , పుప్పాల నరేష్ కుమార్ , చింతపండు ప్రభాకర్, బి.యమ్.ఎస్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ చిరిగే శ్రీనివాస్ రేగు బాలనర్సయ్య తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు తిరుమని నాగరాజు గౌడ్ , బి.లింగం యాదవ్ స్థానిక నాయకులు, యూనియన్ ప్రతినిధులు, కంపెనీ కార్మికులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట మండలం, పెద్ద కందుకూర్‌లోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీ వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్మిక విభాగం (TRKV) యూనియన్ ప్రారంభోత్సవం, జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ,వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరి శంకర్ గౌడ్ హాజరై యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, కార్మిక సంక్షేమమే తమ పార్టీ ప్రాధాన్యం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ టి.ఆర్.కె.వి నాయకులు పల్లెర్ల స్వామి గంధమల్ల రవి నల్ల అశోకసుధాకర్ పుప్పాల నరేష్ కుమార్ చింతపండు ప్రభాకర్ బి.యమ్.ఎస్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు చిరిగే శ్రీనివాస్ రేగు బాలనర్సయ్య తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు తిరుమని నాగరాజు గౌడ్ , బి.లింగం యాదవ్ స్థానిక నాయకులు, యూనియన్ ప్రతినిధులు, కంపెనీ కార్మికులు మరియు ప్రజలు పాల్గొన్నారు.




# మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి

**ప్రజా సంక్షేమానికి పథకాల అమలు**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 25: వేములవాడ, సిరిసిల్లలో రూ. 8 కోట్ల 12 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. ఇందిరా మహిళా శక్తి కింద 8871 ఎస్ హెచ్ జీలకు రూ.8 కోట్ల 12 లక్షల చెక్కులను వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాల్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో ఎస్ హెచ్ జీ లకు వడ్డీ రుణాలు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు 8871 (ఎస్ హెచ్ జీ) లకు దాదాపు రూ.8 కోట్ల 12 లక్షలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యాయని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్ హెచ్ జీ లకు రూ. 7 కోట్ల 40 లక్షలు, రెండో విడతలో 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు.

**ఇందిరమ్మ ఇండ్లకు రూ. 100 కోట్ల చెల్లింపులు**

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇప్పటిదాకా రూ. 100 కోట్ల 10 లక్షల ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వెల్లడించారు. :మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతిబీ కింద ఇందిరా మహిళా శక్తి చీరలు జిల్లాలో ఇప్పటి దాకా 1,14,000 చీరలు పంపిణీ చేశామని తెలిపారు. మిగతా మహిళలకు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి, వారి కుటుంబ సభ్యుల పేర్లను చేర్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రజాప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా 2025 ఏప్రిల్ నెల నుంచి జిల్లాలోని 1 లక్షా 94 వేల మంది లబ్ధిదారులకు ప్రతినెలా 3 వేల 696 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడం చేస్తున్నామని వెల్లడించారు.

# మహిళలపై హింస నివారణ పక్షోత్సవాలు



రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే న్యూస్) నవంబర్ 25: రాజన్న సిరిసిల్ల జిల్లాలో నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు మహిళా హింసపై మహిళలపై జరుగుతున్న జెండర్ బేస్డ్ వయిలెన్స్, నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి, మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజం మాట్లాడారు.. ప్రపంచ దేశాలు సైతం మహిళలపై జరిగే హింసను అరికట్టడం కోసం కృషి చేస్తున్నాయి. దీనిలో భాగంగా నవంబర్ 25న స్త్రీలపై హింస వ్యతిరేక దినోత్సవం నిర్వహించబడుతుంది. దీనిలో భాగంగా పితృస్వామ్య వ్యవస్థ మూలాలలో ఉన్నటువంటి అసమానతలు వివక్షను అంతం చేయడానికి అవగాహన కార్యక్రమాలు, ముఖ్యంగా పితృ సౌమ్య వ్యవస్థ దాని అవశేషాల ఫలితంగా స్త్రీలపై దౌర్జన్యం పెరిగిపోయిందని మహిళల పట్ల చిన్నచూపు అలవడిందని, శక్తి స్వరూపిణి ఆయన మహిళలపై వివక్ష బీజాలు నాటడం, బలహీనులని ముద్ర వేయడం జరిగింది. దాని వలన సమాజంలో మహిళలను చిన్న చూపు చూడడం పెరిగిపోయింది. ఇది ఎంత మాత్రం సమాజానికి మంచి పరిణామం కాదు మహిళలకు వారి హక్కులను అందించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలి. వారిపట్ల గౌరవభావంతో మెలగాలి. ప్రస్తుతం మహిళలపై హింస జరగడం సాధారణం అన్న స్థాయికి చేరింది. ఇది సరైన భావన కాదు. సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరూ సమానమే. ఎవరి పైన కూడా హింస అనేటువంటిది ఆమోదయోగ్యం కాదు. కాబట్టి మహిళల పైన హింసను అంతం చేయడానికి అంతర్జాతీయంగా అన్ని సంస్థలు నడుము కట్టాయి. దానిలో భాగంగా ప్రజలలో , వారి అవగాహనలో మార్పులు తీసుకొని రావడానికి చట్టపరమైనటువంటి ఏర్పాట్లు చేయడం జరిగింది. రాజ్యాంగపరమైన రక్షణలో ఏర్పాట్లు చేయడం జరిగింది. వివిధ పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక సాధికారికత కల్పించడం జరుగుతుంది. తద్వారా వివక్షను అంతం చేయడం జరుగుతుంది. కాబట్టి ముఖ్యంగా మహిళల పట్ల మహిళల హక్కుల పట్ల అసమానతలు పెరగడానికి కారణం పితృ స్వామి వ్యవస్థ, ఆర్థిక అసమానతలు, చట్టపరమైనటువంటి అవగాహన లేకపోవడం, మద్యపానము డ్రగ్స్ సేవించడం. కాబట్టి మద్యపానం డ్రగ్స్ ను సేవించకుండా ఉండడం ద్వారా కుటుంబంలో శాంతిని ప్రశాంతతని పొందవచ్చు తద్వారా సమాజంలో ప్రశాంతత నెలకొంటుంది. ఈ సంవత్సరం డిజిటల్ హింసను అరికట్టడం అనే ముఖ్యమైన థీమ్ తీసుకోవడం జరిగింది. ప్రస్తుతం ఉన్న సమాజంలో ఆన్లైన్ నేరాలు ఆన్లైన్ మోసాలు ఆన్లైన్ వేధింపులు పెరుగుతున్నాయి. కాబట్టి సమాజంలో అవగాహన కల్పిస్తూ ముఖ్యంగా మహిళలకు మరింత అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. అలాగే పురుష భావజాలం లో మార్పులు తీసుకొని రావడానికి ప్రత్యేక కృషి చేయాలని సూచించారు.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ

**- భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి) :- రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళల ఆర్థిక అభివృద్ధి సంక్షేమం కోసం స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరిగిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజు సోమ రాధా ఫంక్షన్ హాల్ రాయిగిరి లో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. మహిళా సభ్యులను ఉద్దేశించి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో అక్టోబర్ 2024 నుండి మార్చి, 2025 వరకు 3772 స్వయం సహాయక సంఘాలకు మహిళలకు 566.86 కోట్ల రూపాయలు జమచేయడం జరిగిందన్నారు.. ఇందిరమ్మ చీరలను స్వయం సహాయక సంఘాల మహిళల కే కాకుండా,అర్హులైన



మహిళలందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందు ఉంటున్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ వడ్డీకి లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు ఒక పండగ వాతావరణం లో జరుపుకుంటున్నామన్నారు. ప్రతి మహిళ ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలని ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. మహిళలకు గృహజ్యోతి,, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు, 500 కే గ్యాస్ సిలిండర్,, ఆరోగ్యశ్రీ కింద పది లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు 566.86 వడ్డీ లేని రుణాల చెక్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మండల మహిళా సమైక్య అధ్యక్షులు,స్వయం సహాయక మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో ఉన్న పిల్లలందరూ అంగన్వాడికి వచ్చేలా చూడాలని అంగన్వాడీ టీచర్ కు సూచనలు

**:- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ) :- గ్రామంలో ఉన్న పిల్లలందరూ అంగన్వాడికి వచ్చేలా చూడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అంగన్వాడీ టీచర్ కు సూచించారు. మంగళవారం భువనగిరి మండలం కూనూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అంగన్వాడీలో మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న ప్రతి పిల్లవాడు అంగన్వాడీ కి వచ్చేలా చూడాలని అంగన్వాడీ టీచర్ కి సూచించారు. అంగన్వాడిలో ఉన్న పిల్లలతో మాట్లాడుతూ పిల్లలు పేర్లు అడిగి తెలుసుకొని, వాళ్ళు చెప్పిన పద్యాలు విని చాలా మంచిగా చెపుతున్నారని పిల్లలకు బిస్కట్స్ అందజేశారు. ప్రతిరోజు పిల్లలకు , గర్భిణి స్త్రీలకు పెట్టే ఆహారాన్ని పరిశీలించారు.అంగన్వాడీలో బరువు తక్కువ ఉన్న పిల్లల బరువు పరిశీలించి వారికి బాలామృతం ప్లస్ ఇస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. మంచి పౌష్టిక, న్యూట్రిషన్ ఆహారాన్ని అందించాలన్నారు.గర్భిణి స్త్రీలు రోజు అంగన్వాడీ కి వచ్చి పాలు గుడ్లు తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మంచి విద్యా బుద్ధులు నేర్పిస్తున్న అంగన్వాడీ టీచర్ ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం భువనగిరి మండలం కూనూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మధ్యాన్న భోజనం పథకం కింద విద్యార్థులకి అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈరోజు పెట్టే ఆహారం నాణ్యతతో పెట్టాలన్నారు. పాఠశాల ఆవరణలో మురుగు నీటితో కొంచెం బురదగా ఉన్నందున మట్టి పోసి చదును చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# డాక్టర్లు.. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి) :- డాక్టర్లు , సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి పల్లె దవాఖానని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. విధులకు హాజరు కానీ ఎమ్.ఎల్.ఎచ్.పి నీలిమ కు షోకాజ్ నోటీస్ జిల్లా కలెక్టర్ కలెక్ట్ జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పల్లె దవాఖానలో సిబ్బంది రెగ్యులర్ గా విధులకు వస్తున్నారా లేదా అని ఆరా తీసి ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరు కానీ ఎమ్.ఎల్.ఎచ్.పి నీలిమ కి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి వివిధ రకాల సమస్యలుపై ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన సేవలందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన వృద్ధురాలు సోమక్క తో ఎందుకు వచ్చారని కలెక్టర్ అడుగుతూ..డాక్టర్లు సమయానికి మందులు ఇస్తున్నారా,మంచిగా వైద్యం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మహిళ సంఘాల ద్వారా ఇందిరమ్మ చీర తీసుకున్నవా అని అడిగి తెలుసుకొని, వృద్ధురాలు తీసుకోలేదని తెలుపడంతో వెంటనే మహిళ సంఘాల సభ్యులకు చెప్పి సోమక్కకి జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ చీరలు అందజేశారు.చీర రంగు, నాణ్యత చాలా బాగుందని వృద్ధురాలు ఆనందం వ్యక్తం చేసింది. ఇచ్చిన ఇందిరమ్మ చీర రేపు ధరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఉద్యోగి ఎన్నికల విధుల పట్ల అలసత్వం వహించరాదు

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ) :- గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఉద్యోగి ఎన్నికల విధుల పట్ల అలసత్వం వహించరాదని, అలసత్వం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఎన్నికల శిక్షణా కార్యక్రమమునకు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలని, హాజరు కాని వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఎలక్షన్ విధుల ఎవ్వరికి మినహాయింపులు ఉండవని, ఎలక్షన్ విధుల నుండి మినహాయింపుల కోసం సంప్రదింపులు జరిపిన, ఒత్తిడి చేసినా అట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని, సిబ్బంది అందరు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో ఎన్నికలు నిర్వహించాలి



## రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ రమేష్

తొర్రూరు, నవంబర్ 25 వాయిస్ టుడే : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో కలిపి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి,బీసీ, ఎస్సీ,ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో విశ్రాంతి భవనం నుండి ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ధర్నా చేపట్టారు. అనంతరం వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్య తో కలిసి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్పంచ్ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించి బీసీల ఓట్లతో పీఠం ఎక్కి స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కేంద్రం నుండి 3 వేల కోట్ల రూపాయలు మార్చి లోగా విడుదలైతాయనే సాకుతో ఎన్నికలు నిర్వహిస్తున్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉంటుందని ఎన్నికల్లో వెళ్తున్నారని అన్నారు.రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లు కొద్ది రోజులోనే ఆమోదించుకున్న విషయం కేంద్ర ప్రభుత్వానికి తెలుసని గత 78 సంవత్సరాల నుండి అణగారి పోతున్న చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా బడుగు బలహీన వర్గాల కు చెందిన కులాలు వారి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో చట్టబద్ధత కల్పించాలన్నారు.ఈ సమావేశంలో నాయకులు రాంపాక సుధాకర్ మహారాజ్, అన్నపురం వెంకన్న గౌడ్, సముద్రాల సోమయ్య, కొత్తూరు రమేష్, కొదునూరు సధాకర్,కుమారస్వామి,కస్తూరి పులేందర్, బొరిశెట్టి అల్లా బాబు, దోనక ఐలయ్య,పుప్పాల మధుకర్, చిట్యాల శంకర్, కొండ యాకయ్య, ఎండి.మైపాషా, బొమ్మనబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్.**

**భూ భారతి దరఖాస్తులపై సమీక్ష... కొనుగోలు కేంద్రాల్లో పరిశీలన**

రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే న్యూస్) నవంబర్ 25: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ పంట సాగు పై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. బోయినపల్లి తహసీల్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూ భారతిలో భాగంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ఆరా తీశారు. అనంతరం స్తంభంపల్లి, అనంతపల్లి, కోరెం, తడగొండ, బోయినపల్లి, కొదురుపాక, మాన్వాడ, ఇల్లంతకుంట మండలం పొత్తూర్, గాలిపెల్లి, ముస్కానిపేట, అనంతారం, పెద్దలింగాపూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, నిర్వాహకులకు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, దానితో ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. సమీపంలోని వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు.




## చెరువుపల్లి గ్రామంలో ప్రత్యేక పశువైద్య శిబిరం

మాడుగుల పల్లి నవంబర్ 25 (వాయిస్ టుడే): మండలంలోని చెరువు పల్లి గ్రామంలో ప్రత్యేకంగా పశు వైద్య శిబిరం పశు వైద్యాధికారులు చేత నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ వైద్యాధికారి ఆర్ వినయ్ కుమార్ తెలిపారు. 50 పశు వులకు గర్భ కోశ పరీక్షలు ఉమ్మడి రాష్ట్ర రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వి కె శర్మ, జిల్లా పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి పాల్గొని పశువులను పర్యవేక్షించి పాడి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పశువైద్యాధికారులు డాక్టర్ రాంరెడ్డి, యశ్వంత్, సందీప్ కుమార్, అశోక్ , శ్రీకాంత్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, నాగేంద్ర, శ్రావణ్, సాయిరాం, స్వామి నాయక్, సంతోష్, తులసి, పరశురామ్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, పశు వైద్య సిబ్బంది శ్రీలత, జయమ్మ, రాకేశ్ , వినోద్, గోపాలమిత్ర లు రవి , సూపెర్వైసర్ శ్రీనివాస్ రైతులు సాంబిరెడ్డి ,భూపాలరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.ఇట్టి శిబిరానికి దుర్గ వెటర్నరీ ఫార్మా మెడికల్స్ అధినేత కొలనుపాక రామరావు పాల్గొని పాడి పశువులకు ఉచితంగా వివిధ రకాల మందులు సరఫరా చేసినట్లు వారు తెలిపారు,




## ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ శిబిరం

రాజన్న సిరిసిల్ల జిల్లా, నవంబర్ 25 : కుటుంబ నియంత్రణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజు వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరము జరిగినది. ఇందులో మొత్తంగా 31 మంది మగవారికి కుటుంబ నియంత్రణ కోతకుట్టులేని ఆపరేషన్ లు జరిగినవి. ఈ శిబిరంలో వేములవాడ, బోయినపల్లి, ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన ప్రజలు ఆపరేషన్లు చేయించుకున్నారు. ఇట్టి శిబిరంలో డాక్టర్లు పెంచలయ్య, రమేష్, సంపత్ కుమార్ మరియు దివ్యాలు పాల్గొన్నారు. శిబిరాన్ని విజయవంతం చేసిన మండల వైద్యులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలకు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ పెంచలయ్య అభినందనలు తెలియజేశారు.




## కరాటే- కుంపు పోటీల్లో ఐపీఎస్ విద్యార్థుల మెరిసిన ప్రతిభ

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్-25 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కరాటే, కుంపు పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించారు. ఈనెల ఇరవై రెండవ తేదీన పెద్దపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే,కుంపు ఛాంపియన్ షిప్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు కట విభాగంలో ఏ తరుణ్, వి మనోబిరామ్ బంగారు పథకాలు సాధించగా కట,విభాగంలో జి ధనుష్,ఎం. సంచిత్ , పి అభిరామ్ రజత పథకాలు సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ కనకేష్,విద్యార్థులు పాల్గొన్నారు..



## రాజన్న ఆలయ విస్తరణ పనులు పరిశీలించిన ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్

**మూల వాగు పై బ్రిడ్జి నిర్మాణ పనులు, ప్రధాన రహదారి విస్తరణ, డబుల్ బెడ్ రూం నిర్మాణాల పరిశీలన**

**అధికారులకు సూచనలు**

**భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కులు చెల్లింపు**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ నవంబర్ 25: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఆలయ దక్షిణ భాగంలో భారీ యంత్రాలతో చేస్తున్న పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు వేములవాడ ఆర్టీసీ డిపో సమీపంలోని నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రభుత్వ విప్, ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ఆరా తీశారు. మొత్తం రూ. 5 కోట్ల 61 లక్షల వ్యయంతో 144 ఇండ్లు నిర్మిస్తున్నామని అధికారులు తెలిపారు. అక్కడి నుంచి నేరుగా మూలవాగుపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి పనులను, వేములవాడ ప్రధాన ఆలయం నుంచి తిప్పాపూర్ బస్ స్టాండ్ వరకు నిర్మిస్తున్న రోడ్డు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు.భీమేశ్వర ఆలయంలో భక్తుల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. షవర్లు, కళ్యాణకట్ట, క్యూ లైన్లు పరిశీలించి, ఆలయ ఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు విప్, ఇంచార్జి కలెక్టర్ సూచనలు చేశారు.



## అన్నదానం మహాదానం!

**యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్**

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా నవంబర్-25 వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణానికి చెందిన, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసోసియేషన్ అధ్యక్షులు అంచూరి చందన నరేష్ నాలుగవ వివాహ వేడుకలు సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న యాచకులు అనాథలకు స్వయంగా వండి ఒక పూట భోజనం పెట్టి తన గొప్పతనాన్ని చాటుకున్నాడు ఈ సందర్భంగా తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా సుల్తానాబాద్ లో రోజు రెండు పూటలా భోజనం అందించడం జరుగుతుందని, మీ ఇంట్లో ఎలాంటి శుభకార్యాలు ఉన్న ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంచూరి నరేష్ తో పాటు యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి తుమ్మ నిశాంత్ ,కుర్మ ధీరజ్ ,భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



మాడుగుల పల్లి నవంబర్ 25 (వాయిస్ టుడే): మండలంలోని కన్నెకల్ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం మంగళవారం మహిళా సంఘం కార్యదర్శి మారేపల్లి లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృహత్తరమైన పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. మహిళ సంక్షేమం, సాధికారత దేంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఆమె అన్నారు.



## ఝరాసంగం మండల సమైఖ్య చెక్ అందజేస్తున్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కార్

ఝరాసంగం : జహీరాబాద్ ఈరోజు జరిగిన వడ్డీ లేని రుణాలు చెక్కులు ఝరాసంగం మండల సమైఖ్య అందజేస్తున్న జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కార్ స్ఫూర్తి వెలుగు మండల మహిళ సమైకఖ్య ఝరాసంగం 628.%ా. ఎ.+%.లకు. 75.89.527. అందజేసిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ ఈ కార్యక్రమంలో ఝరాసంగం ఐకేపీఏపీఎం బాగయ్య. సీసీలు. మండల సమైఖ్య కోశాధికారి సంగీత.ఝరాసంగం మండలం నుండి చిన్న సంఘాలు లీడర్లు ఐకెపివీవోఏ పాల్గొన్నారు.



## వెలుగు గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో గంగాపూర్‌లో చీరల పంపిణీ

ఝరాసంగం సంగారెడ్డి జిల్లా నవంబర్ 25: ఝరాసంగం మండల కేంద్రమైన గంగాపూర్ గ్రామంలో మంగళవారం రోజున వెలుగు గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మల్ శెట్టి పాటిల్, నర్సింహా రావు పాటిల్, మాజీ ఉపసర్పంచ్ ఉమేష్ పాటిల్, రాములుగౌడ్, అంబేద్కర్, పంచాయతీ కార్యదర్శి నరిసీములు, ఐకెపి విఓ ఏ. మల్లికార్జున్ పాటిల్ పాల్గొన్నారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు సరోజమ్మ, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని చీరలను మహిళలకు అందజేశారు.

## విద్యార్థులకు ఉపకార వేతనాలు అందేలా చూడాలి



తొర్రూరు, నవంబర్ 25 వాయిస్ టుడే : విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలు అందేలా ఆయా పాఠశాలల హెచ్ఎం లు చొరవ చూపాలని ఏ డి ఏ, మండల ప్రత్యేక అధికారి విజయ్ చంద్ర పేర్కొన్నారు. ఎస్సీ అభివృద్ధి విభాగం, బీసీ సంక్షేమ విభాగం ల ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు అందించే ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలపై మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పాయ పాఠశాలల హెచ్ఎం లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు, ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య లతో కలిసి ప్రత్యేక అధికారి విజయ్ చంద్ర మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఐదవ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖలు ఉపకార వేతనాలు అందిస్తున్నాయని తెలిపారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఐదు నుండి 8 తరగతిల విద్యార్థులకు బాలురకు ఏటా రూ.1000, బాలికలకు రూ.1500, 9, 10వ తరగతిల విద్యార్థులకు డేస్ స్కాలర్లకు రూ.3500, వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు రూ.7 వేల ఉపకార వేతనం అందిస్తుందన్నారు. బీసీ సంక్షేమ శాఖ నుండి 9 , 10 వ తరగతి విద్యార్థులకు రూ.4 వేల ఉపకార వేతనం అందుతుందని తెలిపారు. హెచ్ఎంలు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి మీసేవ కేంద్రాల్లో ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లకు దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. పేద బిడ్డలను విద్యాపరంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ నరసయ్య, సూపరిటెండెంట్ రాజేశ్వరి, వార్డెన్లు మధురిమ,ఎస్.కల్పన, సదానందం,శ్రీనివాస్,ఆయా పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు. మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి




పెద్దపల్లి జిల్లా: నవంబర్ .25 (వాయిస్ టుడే) గోదావరిఖని: కూల్చివేతకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఛలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చెపట్టారు. రామగుండం లో రాక్షస పాలన రాజ్యమెలుతుంది మైసమ్మ గుళ్లను కుల్చిన వారిని కఠినంగా శిక్షించాలి పూర్వ వైభవం పేరిట ఎమ్మెల్యే చిరు వ్యాపారులను రోడ్డున పడేసాడు బుల్డోజర్ పాలనకు ప్రజలు చరమగీతం పడే రోజులు దగ్గరలో ఉన్నాయి. నూతన వ్యాపార సముదాయం లో ఉచితంగా చిరు వ్యాపారులకు స్దానం కల్పించాలి. రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ రామగుండం లో రాక్షస పాలన రాజ్యమెలుతుంది..ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఒక నియంతలగా పరిపాలన చేస్తున్నాడు... మైసమ్మ గుళ్లను కుల్చిన వారిని కఠినంగా శిక్షించాలని, సింగరేణి నిర్మానం చేస్తున్న నూతన వ్యాపార సముదాయంలో కుల్చవేతలకు గురైనా చిరువ్యాపారులకు ఉచితంగా దుకణాలు ఇవ్వాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు.సింగరేణి నిర్మాణం చేస్తున్న నూతన వ్యాపార సముదాయాలు కుల్చివేత గురైన చిరువ్యాపారులకు ఉచితంగాఅందించాలని, అదే విధంగా దారి మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కేసులు నమ్మెదు చేయాలని డిమాండ్ చేస్తూ మాట్లాడుతూ..

గత రెండు సంవత్సరాలుగా పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల కుల్చివేతల పర్వం సాగుతుందన్నారు. ఎమ్మెల్యే నియంతగా వ్యవహరిస్తూ పూర్వ వైభవం పేరిట చిరువ్యాపారుల జీవితాలను రోడ్డు పై పడివేశారన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 46 మైసమ్మ గుడ్లను ఎవరు కూల్చారు... ఖచ్చితమైన ప్రకటన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉందని మైసమ్మ గుడులను కుల్చిన వారికి కఠినంగా శిక్షించాలన్నారు. ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక చౌరస్తా, గాంధీ నగర్ ఎన్టీసీసీ ఏరియాలో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేసి వారి కుటుంబాలను రోడ్డున పడెశారన్నారు. జీవితాలు సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణం చేస్తున్న దుకాణాలు చిరు వ్యాపారులకు ఉచితంగా అప్పగించాలని డిమాండ్ చేశారు. బీ.ఆర్.ఎస్ పార్టీ దౌర్జన్యంగా బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులను అరెస్టు చేయడం దారుణం అన్నారు.రామగుండం లో నడుస్తున్న బుల్డోజర్ పాలనకు ప్రజలు చరమగీతం పడే రోజులు దగ్గరలో ఉన్నాయని చిరు వ్యాపారులకు అండగా మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బోడ్డు రవీందర్ బాదె అంజలి చెలకలపల్లి శ్రీనివాస్ మేడి సదానందం నారాయణదాసు మారుతి నూతి తిరుపతి మేతుకు దేవరాజ్ జక్కుల తిరుపతి దొమ్మేటి వాసు బుర్రి వెంకటేష్ సట్టు శ్రీనివాస్ నీరటీ శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ జిట్టవేన ప్రశాంత్ కుమార్ కిరన్ జీ చింటూ ఆవునూరి వెంకటేష్ ముద్దసాని సంధ్యా రెడ్డి లక్ష్మి రాజేష్ నాయక్ పాల్గొన్నారు.

# రెండవసారి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్

## శుభాకాంక్షలు తెలిపిన లైన్ లారీ యజమానుల సంఘం..



పెద్దపల్లి జిల్లాబీ నవంబర్ .25 (వాయిస్ టుడే) గోదావరిఖని: రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందురు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రెండవసారి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు గా ఎన్నుకోబడిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ లారీ అసోసియేషన్ కార్యాలయం ముందు సంబరాలు ఈరోజు స్థానిక గంగానగర్ లోని రామగుండం ఏరియా లైన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రెండవసారి పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా ఎన్నుకోబడిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ లారీ అసోసియేషన్ కార్యాలయం ముందు బాన సంచారంతో పేల్చి మరియు స్వీట్లు పంపిణీ నిర్వహించడం జరిగింది అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనునిత్యం ప్రజా సేవలో నిఘ్నమై ప్రజలను మెప్పిస్తూ ఒప్పిస్తూ ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తున్న నాయకుడు అలాగే వారి సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆ పదవిని ఇవ్వడం పట్ల మేమంతా ఎంతో సంతృప్తికరంగా ఉంటున్నామని రామగుండం కార్పొరేషన్ ఏరియా లారీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు తన అభిప్రాయాన్ని వెలువస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యం.డి. ఖాజా మొహినొద్దీన్ (అమ్ము భాయ్) తంగెళ్ల పాండు రంగారావు (గౌరవ సలహాదారులు) గంద్ర రఘుపతి రావు కర్రి తరుణ్ కుమార్ యం.డి. అర్షద్ వైద్య శ్రీనివాస్ యం.డి. సలీం పాష యన్న రాంరెడ్డి గుడికందుల లచ్చయ్య (సీతయ్య) యం.డి. రాజ్ మహ్మద్ వైద్య శ్రీనివాస్ సయ్యద్ కరీం గంద్ర ఆనంద రావు మాదారపు హరీష్ రావు పొన్నం శ్యామ్ సుందర్ గౌడ్ చల్లా రాజిరెడ్డి బొద్దుల శ్రీనివాస్ యం.డి. కరీం యం.డి. మోహిత్ ఖాన్ (వాజిద్) చెల్పూరి సతీష్ మేకల రవి యాదవ్ అధిక సంఖ్యలో సంఘ నాయకులు పాల్గొన్నారు.




# స్నేహిత కార్యక్రమం విద్యార్థులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది

## డాక్టర్ వెంకటరమణ డీఎంహెచ్ఓ

జమ్మికుంట నవంబర్ 25 (వాయిస్ టుడే): జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమం పేజ్ 2 కార్యక్రమం మంగళవారం రోజు జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం అనేది విద్యార్థులను ముఖ్యంగా బాలికలను శక్తివంతం చేయడానికి మరియు రక్షించడానికి, ఫోక్సో వంటి చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని,విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని,మంచి స్పర్శ మరియు చెడుస్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలని, మంచి స్నేహితులను కలిగి ఉండాలని,ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని చెప్పారు. ఈ ఫిర్యాదు పెట్టెను షీటీం బృందాలు పర్యవేక్షిస్తాయని అన్నారు. బాలికల భద్రత అంటే కేవలం పోలీస్,ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని కుటుంబం,సమాజం విద్యావ్యవస్థ, సమానంగా బాధ్యత వహించాలని,ఎవరైనా బాలికలను వేధించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 ఫిర్యాదు చేయాలని తక్షణమే పోలీసులు స్పందిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై దృష్టి పెట్టాలని, పాఠశాలలలో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు,వైద్యాధికారి డాక్టర్ వరుణ,మండల విద్యాధికారి హేమలత,సిడిపిఓ సుగుణ,స్పెషల్ ఆఫీసర్ సుప్రియ ,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ అరుణ,ఐసిడిఎస్ సూపర్వైజర్ సాయి అపూర్వ,మహిళా కానిస్టేబుల్ సోనీ,ఏఎన్ఎం రమాదేవి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌లో మెడికల్ మాఫియా..

## ప్రజలు తీవ్ర ఆందోళన

## లైసెన్సులు లేకుండా నకిలీ వైద్యం

## చిన్నపిల్లలకే హైడోస్ ఇంజెక్షన్లు

## ఆరోగ్య శాఖ అధికారుల మౌనం ఆందోళన

హుస్నాబాద్, నవంబర్ 26 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం మరియు మండల పరిధిలో మెడికల్ షాప్ పేరుతో అనధికారికంగా నకిలీ వైద్యం సాగుతున్నదన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. మెడికల్ షాప్ నిర్వాహకులే తమను వైద్యులుగా పరిచయం చేసుకుంటూ, చిన్నపిల్లలకే హైడోస్ ఇంజెక్షన్లు, సంబంధం లేని మందులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారన్న సమాచారం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. "వైద్యం" పేరుతో జరుగుతున్న ఈ అక్రమాలపై అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్న అభిప్రాయం బలపడుతోంది.

### అమాయక ప్రజల దోపిడీ

మందులు కొనడానికి వచ్చిన రోగులకు "ఇక్కడే చికిత్స చేస్తాము" అంటూ చికిత్స పేరుతో అధిక ధరలకు మందులు అమ్మడం, ఇంజెక్షన్లు ఇవ్వడం, అవసరం లేని యాంటీబయాటిక్స్ ను బలవంతంగా కొనిపెట్టడం తరచూ జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. పెద్దవారితో పాటు పసిపిల్లలు కూడా వీరి "చికిత్సల"కు గురవుతూ అనారోగ్యానికి గురయ్యే ఘటనలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. చికిత్స ఫలించకపోతే మాత్రం "ఇది మా వల్ల కాదు" అని బాధ్యత తప్పించుకుని బాధితులను చివరకు ప్రైవేట్ ఆసుపత్రులకు పంపిస్తున్నారని స్థానికుల విమర్శ.

### అక్కన్నపేట ఘటన ఉదాహరణ..

### 11 ఏళ్ల బాలిక మరణం

తాజాగా అక్కన్నపేట మండలంలో ఒక RMP వైద్యుని నిర్లక్ష్యంతో 11 ఏళ్ల బాలిక పరిస్థితి విషమించి, పది రోజులపాటు తప్పు చికిత్స తర్వాత హనుమకొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన ఘటన ఉదాహరణగా నిలుస్తోంది. చిన్నపిల్లలకు వైద్యం అందించాలంటే తప్పనిసరిగా నిపుణుడు (పీడియాట్రిషన్) కావాలి. కానీ మెడికల్ షాప్‌లో కూర్చునే వ్యక్తులే "పిల్లల డాక్టర్లు"గా మారి హైడోస్ ఇంజెక్షన్లు ఇవ్వడం తీవ్రమైన సమస్యగా మారింది.

### లైసెన్సులు లేకుండానే మెడికల్ షాపులు?

హుస్నాబాద్ పట్టణంలో నడుస్తున్న అనేక మెడికల్ షాపులకు సరైన రిటైల్ డ్రగ్ లైసెన్స్ (RDL) లేకపోవడం

B.Pharm లేదా M.Pharm అర్హతలేని వ్యక్తులు మందులు అమ్మడం

అర్హత లేని వారు వైద్యుల్లా ప్రవర్తించడం వంటి అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయని స్థానికులు ఆరోపించారు.

ఒక వైపు జన ఆరోగ్యం పణంగా పెట్టినా, మరో వైపు ఆరోగ్య శాఖ అధికారులు మాత్రం ఈ అక్రమాలపై ఏ చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.

బిల్లుల్లేవు GST లేవు.. తెల్ల పేపర్‌పై చిట్టీ

మెడికల్ షాపుల్లో సరైన బిల్లు ఇవ్వడం లేదు. చాలా చోట్ల బిల్ అడిగితే "కావాలంటే తీసుకోండి, లేకపోతే వద్దు" అన్న ధోరణితో తెల్లపేపర్‌పై రాసి మందులు ఇస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

GST రిజిస్ట్రేషన్ కూడా లేకుండా మందులు విక్రయిస్తున్న షాపులు పట్టణంలో ఎన్నో ఉన్నాయన్నది స్థానికుల వాదన. బిల్లుల్లేకపోవడం వల్ల అతి ధరలకు మందులు విక్రయించినా జవాబుదారీతనం లేకుండా పోయింది.

చిట్టీ లేకుండా నిద్ర మాత్రలు – టీనేజ్ పిల్లల్లో ఆత్మహత్యాయత్నాలు

ప్రిస్క్రిప్షన్ లేకుండానే నిద్ర మాత్రలు, హైపర్ టెన్షన్ మందులు, ఇతర సున్నితమైన ఔషధాలు కూడా ఇవ్వడం ప్రమాదకరమైందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి మాత్రల వల్ల గతంలో టీనేజ్ పిల్లలు ఆత్మహత్యాయత్నాలు





చేసిన ఘటనలు కూడా నమోదయ్యాయి.

అయినా జిల్లా డ్రగ్ కంట్రోల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం స్థానికుల్లో ఆగ్రహం రేపుతోంది.

### అధిక ధరల దోపిడీ – అధికారుల మౌనం

రోగుల అత్యవసర పరిస్థితులను బలంగా ఉపయోగించుకుని, మందులను ఎక్కువ ధరలకు అమ్మడం సాధారణమైపోయిందని ప్రజలు మండిపడుతున్నారు. "రోగం వచ్చినప్పుడు జనం వెనకాడరని తెలుసుకుని%ా% దానినే పెట్టుబడిగా మార్చుకుంటున్నారు" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అక్రమాలపై ఆరోగ్య శాఖ అధికారులు మౌనంగా ఉండడం పట్ల "దీని వెనుక ఏదైనా అండ ఉందా?"

అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ప్రజల విజ్ఞప్తి: వెంటనే తనిఖీలు – అక్రమ షాపులపై చర్యలు

హుస్నాబాద్ పట్టణ%–%మండల ప్రజలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖను కోరుతూ చెబుతున్నారు: అక్రమంగా నడుస్తున్న మెడికల్ షాపులపై తక్షణం రైడ్లు చేయాలి

లైసెన్సులు లేని షాపులను మూసివేయాలి

చిన్నపిల్లలపై నకిలీ చికిత్స చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలి

అధిక ధరలకు మందులు అమ్ముతున్న షాపులపై చర్యలు తీసుకోవాలి

"పట్టణంలో మెడికల్ మాఫియా రాజ్యం ఆపాలంటే అధికారులు ఇప్పుడే మేల్కొనాలి" అని ప్రజలు ఏకగళంగా కోరుతున్నారు.

# నిత్య పెళ్లికొడుకు అరెస్టు



భువనగిరి: నిత్య పెళ్లికొడుకు అవతారం ఎత్తిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప నగరానికి చెందిన సోమవరపు సురేంద్ర అలియాస్ ప్రతాప్‌రెడ్డి(35)ని యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ రమేష్ కథనం ప్రకారం.. కడపకు చెందిన సురేంద్ర తనకు మైనింగ్ వ్యాపారాలు ఉన్నాయని, పెట్రోల్ బంక్‌లు నిర్వహిస్తున్నానంటూ పరిచయం చేసుకుంటాడు. పెళ్లి కాలేదని మ్యాట్రిమోని సైట్లలో ఫొటోలు పంపిస్తాడు. 2017లో కరీంనగర్‌కు చెందిన ఓ మహిళను పెళ్లి చేసుకున్నాడు. వేధింపులకు గురిచేయటంతో 2020లో ఆమె విడాకులు తీసుకున్నారు. అనంతరం విజయవాడకు చెందిన ఓ మహిళను పెళ్లి పేరిట మోసగించి రూ.12 లక్షల నగదు తీసుకొని పారిపోయాడు. 2022లో విజయవాడకు చెందిన మరో మహిళ, ఖమ్మం నగరానికి చెందిన యువతిని పెళ్లి పేరుతో మోసగించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఇదే క్రమంలో భువనగిరికి చెందిన ఓ మహిళను క్రైస్తవ మ్యాట్రామోనీ ద్వారా పరిచయం చేసుకున్నాడు. పెట్రోల్ బంక్ ఉందని, కన్సల్టెన్సీ ఇతర వ్యాపారాలు ఉన్నాయని కట్నంగా రూ.15 లక్షల నగదు, 30 తులాల బంగారం తీసుకున్నాడు. వివాహమైన తర్వాత సొంతూరికి తీసుకెళ్లకుండా వేధించేవాడు. ఇంటికి సంబంధించిన పత్రాలు ఇవ్వాలని బాధిత మహిళ కుటుంబాన్ని వేధించేవాడు. ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి పారిపోయాడు. 2024 ఆగస్టు 6న భువనగిరి పట్టణ పోలీసులకు బాధిత మహిళ ఫిర్యాదు చేశారు. ప్రత్యేక పోలీసు బృందం దర్యాప్తు ప్రారంభించింది. కడపలో ఉన్న నిత్య పెళ్లికొడుకును పోలీసులు అరెస్టు చేశారు. అక్కడ మరో మహిళను పెళ్లిచేసుకొని కాపురం పెట్టినట్లు గుర్తించారు. నిందితుడిని న్యాయస్థానంలో మంగళవారం హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# మహిళల ఆర్థిక ప్రగతికి కృషి: ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడ పట్టణం: మహిళల ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్‌లో మంగళవారం డ్వాక్రా మహిళ సంఘాలకు వడ్డీలేని రాయితీ రుణాల పంపిణీ కార్యక్రమానికి ఆయనముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకుగాను 3465 మహిళా సంఘాలకు రూ.3 కోట్ల 60లక్షల రూపాయల వడ్డీలేని రుణ రాయితీ చెక్కును మహిళా సంఘాలకు అందించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, డ్వాక్రా సంఘాల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.